# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకూ పోరు ఆగదు

## ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా శ్రీకాళహస్తిలో నిరసన ర్యాలీ



శ్రీకాళహస్తి (వాయిస్ టుడే) ఆగస్టు 10: నిరసన ర్యాలీలో భారీగా పాల్గొన్న గెజ్ –జెడ్ యువత స్పోర్ట్స్ కోటా పేరిట అర్హత లేని టీడీపీ కార్యకర్తలకు డీఎస్సీ ఉద్యోగాలు కట్టబెట్టారు అని ధ్వజం డీఎస్సీలో అవినీతిపై సిబిఐ విచారణ చేయాల్సిందే నిరుద్యోగ భృతి పేరిట మోసానికి బాధ్యత వహించాల్సిందే యువతను వంచించిన మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్.?డీఎస్సీ 2025 నియామకాల్లో జరిగిన తీవ్ర అక్రమాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలో నిరసన ర్యాలీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,2024 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం మెగా డీఎస్సీ అంటూ 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని హడావుడి చేశారు.కానీ తీరా చూస్తే, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆ పోస్టులను అంగట్లో సరుకుల్లా పంచిపెట్టారు.మరి ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో కనీసం పతకాలు సాధించకపోయినా, ఛాంపియన్స్ పేరుతో టీడీపీ కార్యకర్తలకు ఉద్యోగాలు ఇచ్చారు కనీసం ఇంటర్ కూడా పాస్ అవ్వని వారికి నకిలీ సర్టిఫికేట్లతో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కట్టబెట్టడం అత్యంత దారుణం.అర్హత ఉన్నవారికి డీఎస్సీ ఉద్యోగాలు ఇవ్వాలనేదే మా ప్రధాన డిమాండ్ అంతేగానీ ఉన్నవారిని తొలగించాలన్నది మా ఉద్దేశం కాదు.గతంలో మన జగనన్న పాలనలో సచివాలయ వ్యవస్థ ద్వారా ఒక్క చిన్న పొరపాటు కూడా జరగకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగాలు అందించాం కానీ నేడు అర్హత లేని వారిని ఉపాధ్యాయులుగా కూర్చోబెడితే మన పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుంది.డీఎస్సీ నియామకాల్లో జరిగిన ఈ కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలీ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.?2024 ఎన్నికల సమయంలో చదువుకున్న నిరుద్యోగులకు నెలకు ?3,000 ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.గత 2014లోనూ ?2,000 ఇస్తామని చెప్పి, 2019 ఎన్నికల 4 నెలల ముందు తూతూ మంత్రంగా ఇచ్చి మోసం చేశారు.నేడు రాష్ట్రంలో ఉన్న 20 లక్షల మందికి పైగా నిరుద్యోగులకు ఉన్నారు.20 లక్షల నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 60 కోట్లు అలాగే సంవత్సరానికి 720 కోట్లు అలాగే ఈ రెండున్నర సంవత్సరాలకు గాను దాదాపు 2000 కోట్లు నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలి.?అలాగే ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలి ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన నిధులు అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఆ బకాయిలను వెంటనే చెల్లించాలి.జగనన్న హయాంలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు 86% పూర్తయ్యాయి మిగిలిన 14% పనులు పూర్తి చేసి,మొత్తం తామే చేశామని టీడీపీ నాయకులు సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకుంటున్నారు. ప్రజలను ఎంత మభ్యపెట్టాలని చూసినా, అది జగనన్న కట్టించిన ఎయిర్‌పోర్ట్ అనే నిజం ప్రజలకే కాకుండా ప్రధాని మోదీ కి కూడా తెలుసు జగనన్నకు ప్రజలకు మంచి చేయడమే తెలుసు కానీ మోసం చేయడం తెలియదు మేము ప్రజలకు మంచి చేయడంపైనే దృష్టి పెట్టాం తప్ప ప్రచారం చేసుకోవడం మాకు రాలేదు.కానీ టీడీపీ ప్రభుత్వం ఏ మంచి చేయకపోయినా, ఏదో చేసేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడంలోనే కాలం గడుపుతోంది.వైఎస్సార్సీపీ పాలనలోని 5 ఏళ్లలో 2 ఏళ్లు కోవిడ్ వంటి క్లిష్ట సమయం ఉన్నప్పటికీ, మిగిలిన 3 ఏళ్లలో ప్రతి నెలా ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా నేరుగా ప్రజలకు లబ్ధి చేకూర్చాం తప్ప ఎప్పుడూ మోసం చేయలేదు. కానీ నేడు రాష్ట్రంలో ప్రజా సంక్షేమం పూర్తిగా మూలనపడింది.?డీఎస్సీ అభ్యర్థులకు, విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశీలకులు ఓడురు గిరిధర్ రెడ్డి,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నవాసుదేవ నాయుడు, జెడ్పిటిసి సంధ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరాజ్ బాషా, పగడాల రాజు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు గంగారి రమేష్, అత్తురూ హరి ప్రసాద్ రెడ్డి,బాబ్జీ రెడ్డి ,రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్,ఏర్పేడు ఇన్చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి,మండల ప్రెసిడెంట్ రమణయ్య యదవ్, తొట్టంబేడు మండల ప్రెసిడెంట్ డా.కోగల సుబ్రహ్మణ్యం,మాజీ సర్పంచ్ నగేష్,కోవి చంద్రయ్య నాయుడు, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, గోరా, విద్యార్థి విభాగ అధ్యక్షులు బంగారు దిలీప్, యువత విభాగ అధ్యక్షులు సూర సురేష్,సురేంద్ర యాదవ్, జుంలేష,కామి వెంకటేశ్వరులు, శ్రీకాళహస్తి మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరులు నాయుడు, ముని కృష్ణ రెడ్డి, చింత రాజేంద్ర పసల కృష్ణయ్య, నాగరాజు రెడ్డి,మున్నా రాయల్, బులెట్ జయశ్యాం రాయల్, ప్రకాశం పంతులు, ఉత్తరాజి శరవణ కుమార్,లక్ష్మి పతి డ్రాడ్డి కంటా ఉదయ్ కుమార్, కంచి గురవయ్య యుగంధర్ రెడ్డి, మహబూబ్ బాషా శ్రీకాళహస్తి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పర్వీన్ అస్లాం,ఫజల్, గఫోర్, సాదిక్, షరీఫ్,షబ్బీర్, శివ రెడ్డి, బాలి రెడ్డి, మునిరత్నం రెడ్డి, సుమతమ్మ, సాగీరా బీ, షర్మిల ఠాగూర్, సునీత సింగ్,జయకృష్ణ రెడ్డి,,రాజ్యలక్ష్మి,భారతమ్మ, బుజ్జమ్మ, మధుమోహన రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పెరుమాళ్, మునిరాజ,వయ్యాల మనోహర్ రెడ్డి, అమర్, శ్రీనివాస్ రెడ్డి, మల్లి మొదలియార్, రఘు నాయుడు,దేవి, బత్తి శెట్టి, మస్తాన్, దీపక్ రెడ్డి, నరసింహా నాయుడు, నరేష్,గిరి, దయాకర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,రాజ్ ప్రకాష్, మునికృష్ణ యాదవ్ బిల్లు సాయి లత,చెంచయ్య నాయుడు, గాధిపకుల కిరణ్,గుణ, ఆర్కార్డు ముత్తు, పులి రామచంద్ర, సునీల్ రెడ్డి, కందాటి వినీత్ రెడ్డి, కళ్ళతురు దినేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, కిరణ్, మునిరాజా మహాదేవ,యుగంధర్ తదితర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గన్నవరంలో రణరంగం

## మహా ఉపాధ్యాయ నియామకం కాదు మహా మోసం

### కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాల్సిందే: వల్లభనేని వంశీ తీవ్ర ఆగ్రహం



కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): కృష్ణా జిల్లా గన్నవరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కూటమి ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయంటూ ఆ పార్టీ శ్రేణులు రహదారిపైకి వచ్చి భారీ ప్రదర్శనకు ప్రయత్నించారు. అయితే రక్షకభటులు ఇనుప కంచెలు అడ్డుపెట్టి ఈ నిరసనను నిలిపివేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రక్షకభటుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నాయకులు, కార్యకర్తలు రహదారిపైనే కూర్చుని ధర్నాకు దిగారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాటలు జరిగాయి.ఈ ఉద్రిక్తత నడుమ మాజీ శాసనసభ్యుడు వల్లభనేని వంశీ కూటమి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు 'మహా ఉపాధ్యాయ నియామకాల' పేరిట నిరుద్యోగులకు పెద్దపెద్ద ఆశలు చూపించిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చాక దానిని 'మహా మోసం'గా మార్చేశారని మండిపడ్డారు. అర్హులైన అభ్యర్థులకు కాకుండా, అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టారనే బలమైన ఆరోపణలు ఉన్నాయని, ఈ కుంభకోణంతో కూటమి ప్రభుత్వం ప్రజల్లో పూర్తిగా నమ్మకాన్ని కోల్పోయిందని ధ్వజమెత్తారు. రాత్రింబగళ్లు కష్టపడి చదివిన యువత వీధిన పడితే, దళారులు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కోట్ల రూపాయల మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చిన్న విషయాలకే కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణలు కోరిన చంద్రబాబు.. మరి ఇప్పుడు ఇంత పెద్ద నియామకాల కుంభకోణంపై ఎందుకు విచారణ జరిపించడం లేదని వంశీ ప్రశ్నించారు. వివేకా హత్య ఉదంతం, తిరుమల లడ్డు వివాదాలపై ఎన్నో నీతులు చెప్పిన ముఖ్యమంత్రి, నిరుద్యోగుల జీవితాలతో ముడిపడి ఉన్న ఈ అంశంపై ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తూ, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దేశద్రోహ చట్టాలు ప్రయోగించడం దారుణమన్నారు. ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం కలగాలంటే తక్షణమే ఈ నియామకాలపై కేంద్ర దర్యాప్తు సంస్థతో నిష్పక్షపాత విచారణ జరపాలని వంశీ డిమాండ్ చేశారు.

# ఝరాసంగం మండల ఐకేపీవీవోఏలా నూతన కమిటీకి అధ్యక్షులు టి.హర్షిత

ఝరాసంగం ఆగస్టు 10 (వాయిస్ టుడే) : ఝరాసంగం: మండల కేంద్రంలోని పేదరిక నిర్మూలన సంస్థ (ఐకేపీ) ఆధ్వర్యంలో వీవీఏల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీవీఏల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు టి. హర్షిత రెండోసారి ఎన్నికయ్యారు.కార్యదర్శిగా రాజు పటేల్, కోశాధికారిగా విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు.సంధ్యారాణి, సలహాదారుడు.రాములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రెండోసారి అధ్యక్షులు ఎన్నికైన టి. హర్షిత మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మరోసారి బాధ్యతలు అప్పగించినందుకు వీవీఏలకు కృతజ్ఞతలు తెలిపారు. వీవీఏల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.వీవీఏలకు కనీస వేతనం సాధించేందుకు పోరాటం చేయడంతో పాటు, ఆన్‌లైన్ విధానం, గ్రేడింగ్ విధానం తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వీవీఏల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ సిద్ధప్ప, సిరాజుద్దీన్, ఖాజామియా, చిన్ని, అనిత, పద్మమ్మ, ఫారినా బేగం, మరియమ్మ, రాజు, రాజపతి, బి. నాగరాణి, మహాదేవి, వసంత, మల్లికార్జున్, సోఫియుద్దీన్, నర్సిములు, గొల్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ బూటకమేనా..

## వైయస్సార్ సిపి నాయకులుఅనగాని రవి



కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): ఎన్నికల ముందు ఉద్యోగులపై వాగ్దానాల వర్షం కురిపించిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక నట్టేట ముంచిందని వైఎస్సార్ టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గన్నవరం ఎంపీపీ అనగాని రవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... "ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ సహాయకులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల చెమట చిందిస్తేనే ఈ ప్రభుత్వం నడుస్తోందని కానీ వాళ్ల డిమాండ్లు వచ్చేసరికి ప్రభుత్వానికి చెవుడు వచ్చేస్తోంది" అని ఆయన మండిపడ్డారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ఏకంగా రూ.50,000 కోట్లకు చేరుకున్నా ప్రభుత్వం నోరు మెదపడం లేదని అనగాని రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది చిన్న మొత్తం కాదు. ఇది ఉద్యోగులు రక్తం చిందించి సంపాదించుకున్న సొమ్ము. దాన్ని ఇవ్వకుండా దాచిపెట్టడం దోపిడీ కాదా? ఉచితాలు అడగడం లేదు, బోనస్‌లు అడగడం లేదు. మా సొమ్మును మాకు ఇవ్వండి అంటే ఇంత మౌనం దేనికి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. రెండేళ్లుగా డీఏలు ఇవ్వకుండా ఉద్యోగులను ఆర్థికంగా నిలువునా కాల్చుతున్నారని ఆరోపించారు. " పైసా ఖర్చు లేని 12వ పీఆర్సీ కమిషన్ నియామకం చేయడానికి కూడా ఏం అడ్డం వస్తోంది? ఇది నిర్లక్ష్యం కాదు, ఉద్దేశపూర్వక వంచన" అని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణలో మూడేళ్లుగా మధ్యంతర భృతి ఇస్తుంటే, ఇక్కడ అధికారంలోకి రాగానే ఇస్తామన్న మాటను రెండేళ్లయినా పట్టించుకోకపోవడం ఏపీ ఉద్యోగులను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నట్టేనని దుయ్యబట్టారు. విశ్రాంత ఉద్యోగుల విషయంలో కూడా ప్రభుత్వానిది మాటల గారడీయేనని అనగాని రవి మండిపడ్డారు. "70, 75 ఏళ్ల అదనపు క్వాంటమ్ పెన్షన్ పునరుద్ధరణ, పెన్షనర్ కార్పొరేషన్ ఏర్పాటు.. ఇవన్నీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటలు మాత్రమేనా? ముఖ్యమంత్రి స్వయంగా ఉత్తర్వులిచ్చిన ఎంప్లాయీస్ హెల్త్ కార్డు కూడా 10 నెలలుగా అమలుకు నోచుకోలేదు. ఇచ్చిన మాటకు విలువ లేని ప్రభుత్వమా ఇది?" అని నిలదీశారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పరిస్థితిని అనగాని రవి ప్రస్తావించారు. "1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగులు రేయింబవళ్లు కష్టపడి ప్రజలకు సేవలందిస్తుంటే, వాళ్లపై అనేక శాఖల భారం మోపి బానిసత్వం చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేసే ధైర్యం ఎందుకు లేదు?" అని నిలదీశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల దుస్థితిని చూస్తే సిగ్గుపడాలని అన్నారు. " జీతం పెంచకుండా నెలకు రూ.10,000తో వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. వెంటనే రూ.21,000కి పెంచాలి. ఇది ప్రభుత్వమా, బానిస వ్యవస్థా?" అని ఘాటుగా ప్రశ్నించారు. చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలను ఆపడం అమానుషమని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వయో పరిమితిని 62 ఏళ్లకు పెంచి కనీస ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులందరినీ ఏకం చేసి ఉద్యమ సైరన్ మోగిస్తామన్నారు. ఉద్యోగుల సహనానికి ఒక హద్దు ఉంటుందని హద్దు దాటితే ఈ ప్రభుత్వం తట్టుకోలేదని అనగాని రవి హెచ్చరించారు.



## సిఐటియు ఆధ్వర్యంలో దౌల్తాబాద్ చౌరస్తాలో రాస్తారోక

నర్సాపూర్ (వాయిస్ టుడే) : కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ విధానాలను నిరసిస్తూ దౌల్తాబాద్ చౌరస్తా వద్దా సోమవారం నాడు రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు శేఖర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దేశాన్ని మొత్తం ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు దారపోస్తుంద ని కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్మిక చట్టాలను సవరించి మరొక పక్కా కార్మిక వర్గానికి నష్టం చేస్తున్న ఈ నాలుగు లేబర్ కోడలు వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి అన్ని విద్యుత్తు విత్తన సవరణ బిల్లును రద్దు చేసి ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని పెరుగుతున్న నిత్యవసర సరుకులు ధరలు మరియు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల తగ్గించాలని ఆయన అన్నారు కనీస వేతనం కార్మికులకు ఇచ్చే విధంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటి మండల నాయకులు షబ్బీర్ మంగా మైపాల్ విజయ్ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

## పురుగుమందుల పిచకారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన,ర్యాలీ

### డబ్ల్యూ డబ్ల్యూ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ

సైదాపూర్ (వాయిస్ టుడే ):డబ్ల్యూ డబ్ల్యూ సహకారంతో, నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో బి సి ఐ ఉత్తమ పత్తి నిర్వహణ పద్ధతుల్లో భాగంగా సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో రైతులకు పురుగుమందుల జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్ దమయంతి గారు మాట్లాడుతూ, రైతులు పురుగుమందులను సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే ఉపయోగించాలని, పురుగుమందుల లేబుల్‌పై ఉన్న సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో వ్యక్తిగత రక్షణ పరికరాలు (పి పి ఇ) ఉపయోగించడం ద్వారా ఆరోగ్యపరమైన ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం వావిలి ఆకుల కషాయం తయారీపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించి, దాని తయారీ విధానం, సహజ పంట రక్షణ పద్ధతిగా ఉపయోగాలు మరియు ప్రయోజనాలను రైతులకు వివరించారు. అలాగే అత్యంత ప్రమాదకరమైన పురుగుమందులు (హెచ్ హెచ్ పిఎస్) వల్ల కలిగే ప్రమాదాలు, తీసుకోవాల్సిన నివారణ చర్యలు, సురక్షితమైన ప్రత్యామ్నాయాలు మరియు ఉత్తమ పంట రక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో హెచ్ హెచ్ పి అవగాహన ర్యాలీ నిర్వహించి, రైతులు మరియు గ్రామ ప్రజలకు పురుగుమందుల సురక్షిత వినియోగం, హెచ్ హెచ్ పి ల వల్ల కలిగే ప్రమాదాలు మరియు పర్యావరణహిత పంట రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు.



## సిపిఎం ప్రజాసంఘాల జైలు భరో జయప్రదం

భద్రాచలం, ఆగస్టు 10: కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జైల్ భరో కార్యక్రమం జయప్రదమైంది. సిపిఎం ప్రజా సంఘాల ఆద్వర్యం లో ర్యాలీ నిర్వహించి, బ్రిడ్జి సెంటర్ లో రాస్తారోకో జరిపారు. క్విట్ ఇండియా స్పూర్తితో ఉద్యమిద్దం.. హక్కులను రక్షించుకుందాం.. , కార్మికుల కోసం దేశ సంపదను దోచిపెడుతున్న కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడుదాం'...అంటూ కార్యకర్తలు నినాదాలు చేసారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వి జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకతో భారీగా వాహనం నిలిచిపోవడంతో పోలీసులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలాన్ని చేరుకొని బలవంతంగా నాయకులను కార్యకర్తలను అరెస్టు చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను యజమానుల దయాదాక్షిణ్యాలపై వదిలే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.



## గ్రామ దేవతల కృపతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే సునీత రెడ్డి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ నియోజకవర్గం అయినా సోమవారం నాడు పోచమ్మ తల్లి గ్రామ దేవతల బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు ఈ బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి పాల్గొన్నారు పోచమ్మ తల్లి ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంచాలని ఆమె అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.